గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ బి.శివ శంకర్ రావు

ఎఫ్.సి.ఏ.నెంబరు.31/2015

తీర్పు: (గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా)

అప్పీలుదారుడు - తండ్రి యొక్క ప్రాజ్ఞులు న్యాయవాదివాదనలు వినినాము మరియు స్వీకరణ దశలోనే అప్పీలు పరిష్కరించబడినది.

**2.** ప్రతివాది-కుమార్తె ద్వారా, హిందూ దత్తత స్వీకారం మరియు నిర్వహణ చట్టం, 1956, సెక్షన్లు 18 మరియు 20 క్రింద దాఖలు చేయబడిన దరఖాస్తును పాక్షికంగా అనుకూలంగా పరిష్కరించుచూ కోరబడిన రూ.5,09,000/- లకు వ్యతిరేకముగా అనుమతించబడిన రూ.3,00,000/-లు వివాహ ఖర్చులు, పేర్కొన్న ఉత్తర్వు తేది నుండి రెండు సమానమైన వాయిదాలలో ఇవ్వలేననియు, చెల్లించని పక్షంలో, విఫలమైన తేది నుండి, చెల్లింపు అందుకున్న తేది వరకు దాని మీదే 6% ప్రతి నెలా వడ్డితో సహ పొందునట్లుగా, సికింద్రాబాద్ కుటుంబ న్యాయస్థానం ఎఫ్.సి.ఓ.పి.నెం.20/2015లో తేదీ 21.04.2014న జారీ చేసిన ఉత్తర్వు వలన వ్యధితుడైన అప్పీలుదారుడు-తండ్రి, కుటుంబ న్యాయస్థానముల చట్టం, 1984, సెక్షన్ 19(1) క్రింద ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

**3.** ఆమె తల్లి కొన్ని చేబదుళ్లు తీసుకుని తన వివాహం చేసినట్లు, మొత్తం రూ.5,09,000/-లు ఖర్చును వెచ్చించినట్లు పేర్కొనుచూ ప్రతివాది-కుమారే ఎఫ్.సి.ఓ.సి.నెం.26/2012 ను దాఖలు చేసెను.ఆమె క్లెయిమును నిరూపించుట కొరకు, ఆమె తనంతట తాను పి.డబ్ల్యు-1 గా పరీక్షించబడినది మరియు ఎక్జిబిట్లు ఎ-1 నుండి ఎ-

6 లుగా గుర్తింపబడినవి. అప్పీలుదారుడు-తండ్రి, తనంత తాను ఆర్.డబ్ల్యు-1 గా పరీక్షించబడెను మరియు ఎక్జిబిట్లు బి-1 మరియు బి-2 గా గుర్తింపబడినవి,అవి వేతనం రసీదు,మరియు అప్పీలు దారుడు-భర్తకు చెందిన మెడికల్ బిల్లులు.రికార్డులోని సాక్ష్యాధారములను మరియు సాక్ష్యమును, మౌఖిక మరియు సాక్ష్య పత్రములను కూడా, పరిగణించుట ద్వారా క్రింది కోర్టు సవాలు చేయబడిన 21-04-2014లో ఓ.పి.ని, పైన చెప్పినట్లుగా పాక్షికంగా అనుకూలంగా పరిష్కరించబడినది. దాని వలననే వ్యధితులైనందున, ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

**4.** తేదీ.11-02-2015 న వ్యాజ్యం స్వీకరణకు వచ్చినప్పుడు, ఓ.పి.2012 సంవత్సరమునకు చెందినదనియు మరియు పెళ్లి ఖర్చులు ఇంతకు పూర్వమే వెచ్చించబడినవనియు, క్రింది కోర్టు ఆదేశించినట్లుగా, వివాహ ఖర్చుల నిమిత్తం, అప్పీలుదారుడు- భర్త రూ.3,00,000/- చెల్లించినట్లైతే, ఆలస్యమైన చెల్లింపు కొరకు వడ్డీని వదులుకొనుటకు ప్రతివాది-కుమార్తె సుముఖమేనని, ప్రతివాది-కుమార్తె తరపున ప్రాజ్ఞులు న్యాయవాది పేర్కొనినారు.అందువలన, ఈ విషయంలో, అప్పీలుదారుడు-తండ్రి నుండి, ప్రాజ్ఞులు న్యాయవాది సూచనలు పొందుటకు వ్యాజ్యము వాయిదా వేయబడినది.

**5.** ఈ రోజున, వ్యాజ్యము విచారణకు తీసుకున్నప్పుడు, ప్రతివాది-కుమార్తె చేసిన ప్రస్తావన, ప్రతివాది-తండ్రికి అంగీకారమేనని, కానీ, వివాహ ఖర్చుల పరిమాణాన్ని రూ.3,00,000/- నుండి రూ.2,50,000/-లకు తగ్గించవలెనని కోరెను.

**6.** పెళ్లి ఖర్చులు కొరకు రూ.300000/-ల కన్నా ఎక్కువ ప్రతివాది-కుమార్తె యొక్క తల్లి ఖర్చు చేసినట్లు చాలినంత, సాక్ష్యము రికార్డులో ఉన్నందున వలన, క్రింది కోర్టు ఉత్తర్వు ఇచ్చినట్లు, ఆ పరిమాణమునకు, మేము సుముఖముగా లేము. ఏదిఏమైనప్పటికీ, ప్రతివాది-కుమార్తె యొక్కప్రాజ్ఞులు న్యాయవాది యొక్క వాదనల దృష్ట్యా,

పేర్కొన్న రూ.3,00,000/- పెళ్లి ఖర్చులపై జాప్యత కాలంను అప్పీలుదారుడు-తండ్రి అటువంటి సొమ్మును నేటి నుండి నాలుగు నెలలు వ్యవధిలోగా చెల్లించినట్లైతే ప్రతివాది-కుమార్తె, సాలుకు 6% వడ్డీకి అర్హతలేదని మేము తీర్పునిచ్చుచున్నాము. నిర్ణీత వ్యవధిలో అటువంటి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, ఈ మొత్తాన్ని వడ్డీతో పాటు సంవత్సరానికి 6% చొప్పున క్లెయిమ్ చేయడానికి ప్రతివాది-కుమార్తెకు అర్హత కలదని, క్రింది కోర్టు ఆదేశాలు జారీచేసినది.

**7.** సవాలు చేయబడిన తేది.21-04-2014 ఉత్తర్వులో పైన పేర్కొన్న సవరణలను లోబడి, అప్పీలు పరిష్కరించబడినది.ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నానట్లైతే అది ముగించబడినవి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి, డాక్టర్ బి.శివశంకర రావు

తేదీ: 12-02-2015